“మీలో ఎవరైనా నలుగురు కూర్చుని ఉన్న ఒక సమూహం వద్దకు వచ్చినపుడు అతడు ‘సలాం’ (శాంతి శుభాకాంక్షలు) చెప్పాలి. అలాగే అక్కడి నుండి బయలుదేరి వెళ్ళిపోవడానికి లేచి నిలుచున్నపుడు (కూడా) అతడు ‘సలాం’ చెప్పాలి. మొదటిది చివరిదానికంటే ఎక్కువ అర్హమైనది కాదు

అబూ హురైరాహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి
వసల్లం) ఇలా పలికినారు: “మీలో ఎవరైనా నలుగురు కూర్చుని ఉన్న ఒక సమూహం వద్దకు వచ్చినపుడు అతడు ‘సలాం’ (శాంతి శుభాకాంక్షలు) చెప్పాలి. అలాగే అక్కడి నుండి బయలుదేరి వెళ్ళిపోవడానికి లేచి నిలుచున్నపుడు (కూడా) అతడు ‘సలాం’ చెప్పాలి. మొదటిది చివరిదానికంటే ఎక్కువ అర్హమైనది కాదు. [హసన్ హదీథు] [అబూదావూద్, అత్తిర్మిదీ, అన్నసాయీ కుబరాలో మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ఈ హదీథులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా పేర్కొన్నారు: ఎవరైనా నలుగురు కూర్చుని ఉన్న దగ్గరికి వెళితే అతడు ‘సలాం’ చెప్పాలి, అలాగే అతడు సెలవు తీసుకుని అక్కడి నుండి వెళ్ళడానికి లేచినపుడు కూడా అక్కడి వారికి ‘సలాం’ చేయాలి; వెళ్ళేటప్పుడు చేసే రెండవ ‘సలాం’ కంటే వచ్చినప్పుడు చేసిన మొదటి ‘సలాం’ మరింత అర్హమైనది కాదు.

https://sunnah.global/hadeeth/te/show/3173